క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గరుగుబిల్లి: మండలంలోని గరుగుబిల్లి, నాగూరు సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మెయింటెనెన్స్ పనులు జరుగుతున్న నేపథ్యం లో మధ్యాహ్నం 2గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తు న్నట్లు విద్యుత్ శాఖ ఏఈ బి.శంకరరావు శుక్రవారం తెలిపారు. వినియోగదారులు గమ నించి సహకరించాలని కోరారు.

భారీ అన్న సమారాధన



అమ్మవారి ఆలయం నుంచి భోగం తీసుకువస్తున్న ఎమ్మెల్యే కళావతి

పాలకొండ: దసరా ఉత్సవాల సందర్భంగా కోటదుర్గమ్మ ఆలయ వద్ద నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి విరాళం అందించారు. శుక్ర వారం ఆమె కుటుంబ సభ్యుల పేరుతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి అన్నదానం చేశారు. స్వయంగా ఎమ్మెల్యే కళావతి భక్తులకు తన చేతుల మీదుగా అన్నదానం చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాన ఆల యంలో కోటదుర్గమ్మకు భోగం సమర్పిం చారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వెలమల మన్మధరావు, మండల కన్వీనర్ కనపాక సూర్యప్రకాష్‌రావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

కురుపాం: స్థానిక రావాడ రోడ్డులోని కోటి జం క్షన్‌లో వెలసిన కోటదుర్గమ్మ తల్లి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు ఆరో రోజు శుక్రవారం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పెద్ద సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళా సంఘానికి నిలిచిన నిధుల మంజూరు



బంగారమ్మ సంఘ సభ్యులకు ఆసరా నిధులు మంజూరైన ధ్రువపత్రం అందజేత

కొమరాడ: మండలంలోని కుమ్మరిగుంట పం చాయతీ కందివలస బంగారమ్మ మహిళా సం ఘానికి సాంకేతిక లోపంతో మూడేళ్లుగా నిలి చిన నిధులు ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కృషితో మంజూరై బ్యాంకు ఖాతాలో జమ య్యాయి. మొత్తం రూ.3.36లక్షలు ఒక్కసా రిగా బ్యాంకు ఖాతాలో జమయ్యాయి. దీంతో రాజ్యలక్ష్మిపురం సచివాలయం వద్ద వెలుగు సిబ్బంది ఆ సంఘానికి బ్యాంకు సంబంధిత వివరాల ధ్రువపత్రాన్ని శుక్రవారం అందజే శారు. దీంతో మహిళా సంఘం సభ్యులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణికి కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ నంగిరెడ్డి శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రక్షిత నీటి పథకం పరిశీలన



తాళ్లడుమ్మలో రక్షిత పథకాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జియ్యమ్మవలస: మండలంలోని తాళ్లడుమ్మ గ్రామంలో రక్షితనీటి పథకం, సంపద సృష్టి కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారి బి.స త్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఒ.ప్రభా కరరావు శుక్రవారం తనిఖీ చేసారు. రూ.4లక్షలతో నిర్మించిన 5వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మినీ రక్షిత మంచినీటి పథ కాన్ని పరిశీలించి, దాని పనితీరు గురించి ప్రజ లను అడిగి తెలుసుకున్నారు. నీటిని వృథా చేయరాదని, కుళాయి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో పారిశుద్ధ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

నిబద్ధతతో పనిచేయండి



వలంటీర్లకు నియామకపత్రాలు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ

సాలూరు: వలంటీర్లు నిబద్ధతతో పని చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వ రమ్మ అన్నారు. మున్సిపాలిటీలో నూతనంగా నియమాకమైన వలంటీర్లకు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వలంటీర్లు వారధిగా పనిచేయాలని సూచించారు. కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ జయరాం, జేసీ ఎస్ కన్వీనర్ గిరి రఘు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కురుపాం: పి లేవిడి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య తనిఖీలు చేస్తున్న డా. బి.ప్రజ్ఞ



కొమరాడ: చోళ్లపదం వైద్య శిబిరం వద్ద మాట్లాడుతున్న జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మి



వీరఘట్టం: దశుమంతపురంలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య చికిత్సలు పొందిన గిరిజనులు

‘ఆరోగ్య సురక్ష’ ప్రజారోగ్యానికి రక్ష

ప్రజారోగ్యం కోసం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్యానికి శ్రీరా మరక్షగా నిలుస్తుందని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలుచోట్ల వైద్య శిబిరాలు నిర్వహిం చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరా లకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకు న్నారు. ఉచితంగా మందులు తీసు కున్నారు. – సాక్షి నెట్‌వర్క్



పాలకొండ రూరల్: భాసూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కళావతి



జియ్యమ్మవలస: శిఖబడిలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ బి.జగన్నాథరావు



గరుగుబిల్లి: సేవలను పరిశీలిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు, ఎంపీపీ రామారావు



గుమ్మలక్ష్మీపురం: లుంబేసులో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ దీనమయ్య

ప్రకృతి వ్యవసాయ పాఠ్యాంశంపై చర్చ

గరుగుబిల్లి: ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ సహ కారంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలోని పూర్వ ప్రాథమిక విద్య మొదలుకొని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్య, యూనివర్సిటీ స్థాయి వరకు ప్రకృ తి వ్యవసాయానికి సంబంధించి విద్యా ప్రణాళికను రూపొందించి, రచయితల వర్క్ షాప్‌లో తయారు చేసిన డ్రాఫ్ట్ సిలబస్ గురించి చర్చించినట్లు ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర కన్సల్టెంట్ డా.డి.పారినాయుడు శుక్రవారం తెలిపారు. పూర్వ ప్రాథమిక నుంచి ఉన్నత పాఠశాల వరకు రెగ్యులర్ సిలబస్‌కు అను బంధంగా చేర్చవలసిన అంశాల గురించి, ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక మీద చర్చించారు. కార్య క్రమంలో రచయితలు నల్లా బాలకృష్ణ, మంచిపల్లి గోపినాథ్, చిత్రకారుడు తుంబలి శివాజీ పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ప్రణాళిక అమలు కోసం స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సహకారంతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా కమిషనర్ పాఠశాల విద్యను కోరినట్లు పారినాయుడు తెలిపారు.



ప్రకృతి వ్యవసాయ పాఠ్యాంశంపై చర్చలో పాల్గొన్న బృందం సభ్యులు

భక్తుల కొంగు బంగారం మాలతమ్మ



నేరేడువలసలో వెలసిన మాలతమ్మ తల్లి అమ్మవారు

కురుపాం: భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం, పార్వతీ పురం మన్యం జిల్లా ప్రజల ఆరాధ్య దైవం మాలతమ్మ తల్లి దసరా శరన్నవ రాత్రులు సందర్భం గా ప్రత్యేక పూజలను అందుకుంటుంది. దసరా సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారు దర్శనానికి వచ్చే అవ కాశం ఉండటంతో ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తు న్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం – గుమ్మలక్ష్మీపురం మన్యం ప్రాంతానికి ముఖద్వా రంలా ఉండే గొటివాడ పంచాయతీ నేరేడువలసలో వెలసిన మాలతమ్మ తల్లి భక్తుల కొంగు బంగారం గా, గిరిజన ప్రజల ఆరాధ్య దైవంగా దశాబ్దాలుగా పూజలు అందుకుంటుంది. గిరిజనులు తమ దైనం దిన జీవితంలో ప్రతీ శుభకార్యానికి ముందుగా మాలతమ్మను దర్శించుకొని పూజలు చేయటం ఆనవాయితీ. కురుపాం మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మాలతమ్మ అమ్మవారు గుడిని స్థానిక వర్తకులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తు న్నారు. ఏటా విజయదశమి రోజున వేల సంఖ్యలో భక్తులు ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పార్వతీపురం, వీరఘట్టాం, కొమరాడ, కురుపాం, జియ్యమ్మవలస, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, సాలూరు, ప్రాంతాలకు చెందిన భక్తులు దర్శిం చుకుంటారు.

ఎమ్మెల్యే పరామర్శ

సీతంపేట: అనారోగ్యంతో ఇటీవల రెండు కుటుం బాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా వారి కుటుం బ సభ్యులను పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి శుక్రవారం పరామర్శించారు. సోమగండి గ్రామానికి చెందిన పసుపురెడ్డి అభిషేక్, కిరపకు చెందిన సరోజిని అకాల మరణంతో వారి కుటుం బాలను పరామర్శించారు. అన్ని విధాల వారికి అం డగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిరప సర్పంచ్ ఎస్. సరస్వతి, సోమగండి ఉప సర్పంచ్ బి.మంజుల, ఎంపీటీసీ చంద్రశేఖర్, పార్టీ నాయకులు బి.రామారావు, సవర మహేష్ తదిత రులు పాల్గొన్నారు.



సోమగండిలో అభిషేక్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కళావతి

ఘనంగా పర్తి యాత్ర ర్యాలీ

భామిని: మండలంలో శుక్రవారం సత్యసాయి పర్తి యాత్ర మహా బైక్ ర్యాలీ కొనసాగింది. పార్వతీపుం మన్యం జిల్లా స్థాయి సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో పర్తి యాత్ర బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రం నుంచి కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల మీదుగా బత్తిలిలో ప్రవేశించిన ర్యాలీకి స్థానిక సాయి భక్తులు స్వాగతం పలికారు. బత్తిలి, నేరడి, గురండి, నులకజోడు, సొలికిరి, బాలేరు, పెద్దదిమిలి గ్రామాలలోనూ సాయి ప్రవచనాలు వివరిస్తూ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం సీతంపేట మండలానికి ర్యాలీ వెళ్లింది.



మండలంలో కొనసాగిన సత్యసాయి పర్తి యాత్ర బైక్ ర్యాలీ

భవన నిర్మాణాలు వేగవంతం చేయాలి

భామిని: ప్రభుత్వం మంజూరు చేసిన భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ జి.చంద్రరావు, పీఆర్ ఏఈ గౌరీశంకర్ అన్నారు. నులకజోడులో నిర్మాణం మధ్యలో నిలిచిన సచివాలయం, వెల్‌నెస్ సెంటర్ల భవ నాలను శుక్రవారం పరిశీలించారు. కాంట్రాక్ట ర్లకు తగు సూచనలు చేశారు. తక్షణమే భవనాలు పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ కొత్తూరు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించండి

వీరఘట్టం: ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా కచ్చితమైన జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దార్ చందక సత్యనారాయణ సూచించారు. స్థానిక కార్యాలయంలో బీఎల్‌ఓలతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితాలో వస్తున్న పొరపాట్లు ,ఫిర్యాదులపై అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇంటి నంబర్లు తప్పుగా ఉంటే సరి చేయాలని, మరణించిన వారి పేర్లు ఉంటే నిర్ధారిం చుకుని పేర్లు తొలగించాలని సూచించారు.



బీఎల్‌ఓలతో మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

ఆకట్టుకున్న వర్ణచిత్రం



వేదమాత గాయత్రి దేవి వర్ణచిత్రం

గరుగుబిల్లి: మండలంలోని నాగూరు గ్రామా నికి చెందిన ప్రముఖ నఖ చిత్రకారుడు పల్ల పరి సినాయుడు దసరా మహోత్సవాల్లో భాగంగా శ్రీ వేదమాత గాయత్రి దేవి వర్ణచిత్రం వేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈయన ప్రత్యేక పర్వదినాల్లో వర్ణచిత్రాలను, నఖ చిత్రాలను వేయడం పరిపాటి.

పోలింగ్ బూత్ మార్పునకు ప్రతిపాదన

భామిని: మండలంలోని బురుజోలలో పోలింగ్ బూత్ కేంద్రం మార్పునకు మండల అధికారుల బృ ందం శుక్రవారం పరిశీలించింది. బురుజోలలో పోలింగ్ బూత్ నిర్వహిస్తున్న ఎంపీపీ స్కూల్ భవనం శిథిలావస్థకు చేరడం, కొత్త భవనం నిర్మా ణంలో ఉండడంతో కొత్త పోలింగ్ బూత్ భవనం మార్పు చేపట్టినట్లు తహసీల్దార్ నీలాపు అప్పారావు తెలిపారు. నూతనంగా నిర్వహిస్తున్న రైతు భరోసా కేంద్రం భవనంలో కొత్త పోలింగ్ బూత్ ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు వివరించారు. కొత్త పోలింగ్ బూత్ గుర్తింపు వివరాలు జిల్లా ఎన్నికల అధికా రులకు ప్రతిపాదించినట్లు తెలిపారు. వారి వెంట సర్పంచ్ మడపాన కేశవరావు, డిప్యూటీ తహసీల్దార్ నిమ్మల శేఖరం, ఎంఆర్ఐ ఎస్.రాంబాబు, బీఎల్‌ఓ లున్నారు.



బురుజోల ఆర్‌బీకే భవనం పరిశీలిస్తున్న మండల అధికారులు

బస్సుయాత్రను విజయవంతం చేయండి

బలిజిపేట: వచ్చేనెల 1వ తేదీన నిర్వహించ నున్న సామాజిక బస్సుయాత్రను విజయవం తం చేయాలని ఎమ్మెల్యే జోగారావు కోరారు. ఈ మేరకు బలిజిపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యా లయంలో పార్టీ నాయకులతో శుక్రవారంసమా వేశం నిర్వహించారు. బస్సుయాత్రకు ముందు గా ఈనెల 23వ తేదీన పార్వతీపురంలో పార్టీనే తలతో ముఖ్య సమావేశం ఉన్నందున నాయ కులు, గృహసారథులు, పార్టీ అభిమానులు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

బలిజిపేట: మండలంలోని చిలకలపల్లి వెలమ వీధిలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న రోడ్డును ఎమ్మెల్యే జోగారావు శుక్రవారం పరిశీలించారు. వెలమవీధిలో గతంలో నిర్వహించిన గడపగడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల విజ్ఞప్తి మేరకు మంజూరు చేసిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సందర్భంగా ఆ వీధి మహిళలు ఎమ్మెల్యేను కలిసి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందరరావు, టి.ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలి : పీడీ

కురుపాం: వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది సకా లంలో లక్ష్యాలను పూర్తి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా డీఆర్‌డీఏ పీడీ పి.కిరణ్‌కుమార్ సూచించారు. వైఎస్సార్ క్రాంతి పథం కార్యాల యంలో సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పీడీ మాట్లా డుతూ గ్రేడింగ్ పెంపు, స్త్రీనిధి రికవరీ, స్త్రీనిధి కొత్త రుణాల రిక్వస్ట్, ఉన్నతి రికవరీ, మహిళా మార్ట్, లోకోస్ యాప్ తదితర అంశాలపై సీసీల వారీగా సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఏపీఎం వెంకట కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ

రహదారి కోసం వినూత్న నిరసన

కొమరాడ: మండలంలోని స్వామినాయుడువలస గ్రామంలో స్థానికులు సీపీఎం ఆధ్వర్యంలో శుక్ర వారం వినూత్నంగా నిరసన తెలిపారు. గ్రామస్తులు శ్మశాన వాటికకు రహదార కోసం సీపీఎం మండల కన్వీనర్ కొల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో రైలు పట్టా లపై పాడి మోసి నిరసన తెలిపారు. ఈ సందర్భం గా సాంబమూర్తి మాట్లాడుతూ గ్రామస్తులు శ్మశాన వాటికకు వెళ్లాలంటే మూడు రైల్వే లైన్లు దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. శ్మశాన వాటికకు రహదారి కోసం ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగు తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు లోలెవల్ వంతెన నిర్మాణం చేపట్టడం లేదన్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి రహదారి మంజూరు చేసి రైల్వే లోలెవల్ వంతెన నిర్మాణం జరపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



రైల్వే లైన్‌పై పాడి మోసి విన్నూత నిరసన తెలియజేస్తున్న గ్రామస్తులు

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

- ప్రజారోగ్యానికి సర్కారు భరోసా
- ఎమ్మెల్యే కళావతి

పాలకొండ రూరల్: రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ లబ్ధిని సమకూర్చటమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని ఏపీ శాసనభ ఆర్థిక వ్యవహా రాల అంచనా కమిటీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి అన్నారు. మండలంలోని భాసూరు గ్రామంలో సర్పంచ్ శిర్లాపు మల్లేశ్వరి నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లారు. గడి చిన నాలుగేళ్లలో తమ ప్రభుత్వం అందించిన సం క్షేమ లబ్ధిని వివరించారు. అందుకు సంబంధించిన బుక్‌లెట్ అందించారు. రానున్న రోజుల్లో జగనన్నకు అండగా నిలవాలన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకత్వాన్ని ఆశీర్వదించటం ద్వారా జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేయవచ్చన్నారు. ఈ క్రమంలో అక్కడి రైతులు, ప్రజలు మాట్లాడుతూ ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి తూకం విషయంలో లోపాలు లేకుండా చూడాలన్నారు. గ్రామానికి సంబంధించి వీధి కాలువలు, సీసీ రహ దారుల నిర్మాణాలు అవసరమైన చోట చేపట్టాలని కోరారు. ప్రజా సమస్య లపై ఎమ్మెల్యే సానుకూ లంగా స్పందించారు. జీజీఎంపీ నిధులతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతా మన్నారు. ఎంపీపీ బొమ్మాళి భాను, వైస్ ఎంపీపీ కనపాక సూర్యప్రకాష్, వాకముడి అనిల్‌కుమార్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లి శివప్రసాద్, ఎంపీటీసీలు మజ్జి నవీన్‌కుమార్, పొందూరు(?)ంకి హైమావతి, అల్లెన పకీరునాయుడు, లెంక అప్పలనాయుడుతో పాటు డిప్యూటీ తహసీల్దార్ బి.బు చ్చయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గ్రామానికి చెందిన బోళ్ల అరుణ్‌కుమార్ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించటంతో ఆయన భార్య గౌరికి వైఎస్సార్ ప్రమాద బీమా మొత్తం ఎమ్మెల్యే కళావతి అందజేశారు.



భాసూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే కళావతి

సరస్వతీ దేవిగా కోటదుర్గమ్మ



పాలకొండ: సరస్వతీ దేవి అలంకరణలో కోటదుర్గమ్మ

పాలకొండ: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొం డ కోటదుర్గమ్మ శుక్రవారం సరస్వతీ దేవి అలంకర ణలో భక్తులకు కనువిందు చేశారు. మూలా నక్షత్రం అమ్మవారి పుట్టిన రోజు కావడంతో పాటు అమ్మవా రికి ప్రీతిపాత్రమైన శుక్రవారం కావడంతో వేలాదిగా భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఈ సంద ర్భంగా ఆలయ ఆవరణలో సామూహిక అక్షరాభ్యా సాలు నిర్వహించారు. వందల మంది తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేసారు. ఆలయ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

కొమరాడ: మండలంలోని గంగారేగువలస గ్రామం లో దేవి విగ్రహం వద్ద శుక్రవారం మహిళలు కుం కుమ పూజలు నిర్వహించారు. విద్యార్థులతో ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో భారీగా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

భామినిలో...

భామిని: మండలంలోని దుర్గా మాతా నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రంలో చదువుల తల్లి సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనమి చ్చింది. బత్తిలి పోలీసు కోటదుర్గ మందిరం వద్ద దేవి మండపంలో నమో శ్రీవాణి అంటూ విద్యా ర్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిమ్మిడి జోల, బాలేరులో ప్రత్యేక పూజలు చేశారు.



భామిని: సరస్వతీదేవి సన్నిధిలో విద్యార్థుల పూజలు



కొమరాడ: గంగారేగువలస గ్రామంలో దేవి విగ్రహం వద్ద కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

సామూహిక అక్షరాభ్యాసం



సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న భక్తులు

సీతంపేట: శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని స్థానిక సంతోషి మాత ఆలయంలో అర్చ కులు వేమకోటి సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. విద్యా ర్థులకు పెన్నులు, పుస్త కాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.